# పత్రికా ప్రకటన

తేది.08.08.2017.

## మోటారు సైకిళ్ళను దొంగిలించిన ముగ్గురు నిందితులు

***సుమారు రూ.4 లక్షల విలువైన 20 మోటారు బైక్‌లు స్వాధీనం***

ఈ మధ్య కాలంలో నగరంలో జరుగుతున్న దొంగతనాలపై ప్రత్యేక దృష్టిసారించిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు సిసిఎస్ పోలీసులు అనుమానిత వ్యక్తులపై గట్టి నిఘాను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో ది.08.08.2017న సి.సి.యస్. పోలీసులకు అందిన సమాచారంతో భవానీపురం పోలీస్‌స్టేషన్ పరిధి గొల్లపూడి ఒన్‌సెంటర్ నందు అనుమానాస్పదంగా ఉన్న ఒక వ్యక్తిని, అజిత్‌సింగ్ నగర్ పోలీస్‌స్టేషన్ పరిధి డాభాకొట్ల సెంటర్ నందు మరో వ్యక్తిని మరియు భవానీపురం పోలీస్‌స్టేషన్ పరిధి సితారా సెంటర్ నందు 16 సం॥ల జువనైనల్‌ను అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది.

విచారణలో ముగ్గురు నిందితులు వేరు వేరుగా రాత్రి మరియు పగటి సమయాల్లో పార్కింగ్ చేసిన మోటారు బైక్‌లను దొంగిలించినట్లు వెల్లడి కావడంతో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి, జువైనల్‌ను అదుపులోకి తీసుకుని ముగ్గరు వ్యక్తులు వేరు వేరు ప్రదేశాల్లో దాచిఉంచిన సుమారు 4 లక్షల విలువైన 20 మోటారు సైకిళ్ళను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

చెడు వ్యసనాలకు అలవాటు పడి డబ్బు సంపాదనకు మోటారు సైకిళ్ళ దొంగతనాలు మార్గంగా ఎంచుకున్న ముగ్గిరు వ్యక్తులు వేరువేరుగా నగరంలో తిరుగుతూ ఇళ్ళ ముందు, వాణిజ్య కూడళ్ళు మరియు రద్దీ ప్రదేశాల్లో పార్కింగ్ చేసిన మోటారు బైక్‌లను మారు తాళాలు ఉపయోగించడం ద్వారా లేదా మోటారు బైక్ హ్యాండిల్‌ను విరగొట్టడం ద్వారా మోటారు బైక్‌లు దొంగిలించడంతో పాటు మోటారు బైక్‌కు తాళాలు వదిలివేసి హడావుడిగా షాపింగ్‌లు చేసే వ్యక్తులను గమనించి వారి మోటారు బైక్‌లను దొంగిలించడం జరిగింది.

**<u>మోటారు బైక్‌ల దొంగ పాత నేరస్థుడు మన్నెం శ్రీకాంత్ అరెస్ట్-15 మోటారు సైకిళ్ళు స్వాధీనం:</u>**

ప్రకాశం జిల్లా అద్దంకి మండలానికి చెందిన మన్నెం శ్రీకాంత్ (32) సుమారు 5 సంవత్సరాల క్రితం విజయవాడ చేరుకుని వైఎస్ఆర్ కాలనీలో అద్దెకు ఇల్లు తీసుకుని ఉంటున్నాడు. క్యాటరింగ్ పనులు మరియు హోటళ్ళలో వంట మాస్టర్‌గా పని చేసే శ్రీకాంత్‌కు చెడు వ్యసనాలు ఉండటంతో వచ్చే ఆదాయం జల్సాలు చేయడానికి సరిపోక మోటారు సైకిళ్ళ దొంగతనాలు మార్గంగా ఎంచుకున్నాడు. నిందితుడిపై గతంలో మోటారు సైకిళ్ళ దొంగతనం కేసులు ఉన్నాయి.

*(మిగతా 2వ పేజీలో ...)*

ఈ క్రమంలో పటమట పోలీస్‌స్టేషన్ పరిధిలో 5, మాచవరం పోలీస్‌స్టేషన్ పరిధిలో 3, సూర్యారావుపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో 2, భవానీపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో 2, ఒన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో 1, గవర్నర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో 1 మరియు అజిత్‌సింగ్ నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో 1 మొత్తం 15 మోటారు సైకిళ్లు దొంగింలించడం జరిగింది. సి.సి.యస్. పోలీసులకు అందిన సమాచారం మేరకు భవానీపురం పోలీస్‌స్టేషన్ పరిధి గొల్లపూడి ఒన్‌సెంటర్ వద్ద నిందితుడిని అరెస్ట్ చేసి, గుంటుపల్లి రమేష్ నగర్ పొదల్లో దాచిఉంచిన 15 మోటారు సైకిళ్ళు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

**<u>మోటారు సైకిళ్ళ దొంగ మండా రాజు అరెస్ట్-2 మోటారు సైకిళ్ళు స్వాధీనం :</u>**

గన్నవరం మండలం ముస్తాబాద్‌కు చెందిన మండా రాజు (31) జీవనోపాదికి అపుడపుడు కూలిపనులు చేస్తుండేవాడు. చెడు అలవాట్లకు లోనైన మండా రాజు వచ్చే ఆదాయం జల్సాలు చేయడానికి సరిపోక మోటారు సైకిళ్ళ దొంగతనాలు మొదలుపెట్టాడు. ఈ క్రమంలో నిందితుడు పెనమలూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో 1 మరియు నున్న పోలీస్‌స్టేషన్ పరిధిలో 1 మొత్తం 2 మోటారు బైక్‌లను దొంగిలించడం జరిగింది. ఈ క్రమంలో సిసిఎస్ పోలీసులకు అందింన సమాచారం మేరకు అజిత్‌సింగ్ నగర్ పోలీస్‌స్టేషన్ పరిధి డాభాకొట్ల సెంటర్ నందు నిందితుడిని అరెస్ట్ చేసి, పాయకాపురం ఇన్నర్ రింగ్‌రోడ్డు ప్రక్కన పొదల్లో దాచి ఉంచిన 2 మోటారు సైకిళ్ళను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

**<u>మోటారు సైకిళ్ళను దొంగిలించిన జువైనల్-3 మోటారు సైకిళ్ళు స్వాధీనం:</u>**

మోటారు సైకిళ్ళను దొంగిలించిన 16 సం॥ జువనైల్-3 మోటారు సైకిళ్ళు స్వాధీనం : భవానీపురం పోలీస్‌స్టేషన్ పరిధి సితారా సెంటర్‌కు చెందిన 16 సంవత్సరాల జువనైల్ చిన్న వయసులోనే చెడు వ్యసనాలకు బానిసై సులబంగా డబ్బు సంపాదించాలని మోటారు సైకిళ్ళను దొంగిలించాడు. ఈ క్రమంలో టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో 1, కృష్ణలంక పోలీస్‌స్టేషన్ పరిధిలో 1 మరియు భవానీపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో 1 మొత్తం 3 మోటారు బైక్‌లను దొంగిలించాడు. ఈ నేపథ్యంలో సిసిఎస్ పోలీసులకు అందిన పక్కా సమాచారంతో భవానీపురం పోలీస్‌స్టేషన్ పరిధి సితారా సెంటర్ నందు జువనైల్‌ను అదుపులోకి తీసుకుని, గొల్లపూడి మైలురాయి సెంటర్ వద్ద రోడ్డుకు ఒక ప్రక్కగా దాచిఉంచిన 3 మోటారు బైక్‌లను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

- xx --